


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 363 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 13 మార్చి 2025 | వెల : 4/-


## నస్కల్ విద్యార్థుల విహార యాత్ర





**నిజాంపేట,మార్చి12(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ ఎంపిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు బుధవారం విహారయాత్రకు వెళ్ళమని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సాగరిక అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...విద్యార్థులకు విహారయాత్రలో దోమకొండ కోట అక్కడ గల వివిధ పుణ్య క్షేత్రాలకు పాఠశాల విద్యార్థులకు చూపించామన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు విజ్ఞాన విహార యాత్ర వారికి అనుభూతి పెంపొందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు సుమ, ఎల్లం, మన్మధ,రాజశేఖర్,జకీయా,రాజయ్య, విద్యార్థు లు పాల్గొన్నారు.

## ఐద్వా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసిన మేడ్చల్ జిల్లా కార్యదర్శి వినోద



**ఉప్పల్,మార్చి12 (సూర్యరేఖ)** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం ఉప్పల్ లోని బీరప్ప గడ్డ కార్యాలయంలో ఐద్వా జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎన్.వినోద హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా )1981 మార్చి 10, 11, 12, తేదీలలో చెన్నై నగరంలో మొట్టమొదటి మహాసభ జరిగింది.ఈ మహాసభల్లోనే ఐద్వా సంఘం ఏర్పడిందని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యం, సమానత్వం,స్త్రీ విముక్తి నినాదాలుగా ఐద్వా తీసుకుందని వెల్లడించారు.దేశానికి కొన్ని శతాబ్దాల కిందటే స్వతంత్రం వచ్చిన రాజ్యాంగంలో స్త్రీ, పురుషులకు అనేక హక్కులను ప్రకటించిన అనేక సమస్యలు ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నాయని తెలిపారు. రాజ్యాంగపరంగా స్త్రీలకు కల్పించిన హక్కులను అమలు జరిపించుకోవడం కోసం, వరకట్నం,బాల్య వివాహాలు, బహుభార్యత్వం వంటి దురాచారాలను. రూపుమాపడం కోసం స్త్రీలు నచ్చినవారిని ఎంపిక చేసుకునే హక్కుకై ఇష్టం లేకపోతే విడిపోయే హక్కు,అంటరానితత్వం, కులతత్వం, మూఢనమ్మకాలు వంటి వాటి నుంచి స్త్రీలు బయటపడాలని సూచించారు.స్త్రీలను లైంగిక వస్తువులుగా చూపించే సంస్కృతిని వ్యతిరేకించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా ఉప్పల్ మండల అధ్యక్షురాలు ఆర్. ఊర్మిళ,డి. గాయత్రి, జె.సుగుణ, సుశీలమ్మ, లతా, తదితరులు పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు ప్రారంభం..



**మందమర్రి,మార్చి12(సూర్యరేఖ)** సింగరేణి పాఠశాల మైదానంలో నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను సింగరేణి అధికారులు, ఏఐటీయూసీ నాయకులు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సివిల్ ఇంజనీర్ జయ ప్రకాష్,బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ,లు పాల్గొని కొబ్బరి కాయలు కొట్టి బుధవారం పనులను ప్రారంభించారు.గత నెల జిఎం తో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో వాకింగ్ ట్రాక్ పాతది పూర్తిగా చెడిపోయిందని,నూతనంగా నిర్మాణం చేపట్టాలని ఏఐటీయూసీ నాయకుల ప్రతిపాదన మేరకు జిఎం వెంటనే ఒప్పుకొని పనులు ప్రారంభించినందుకు జనరల్ మేనేజర్ జి.దేవేందర్ కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ భీమ నాధుని సుదర్శన్,సివిల్ అధికారి రాకేష్,వాకర్స్,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ,మైదానం ఇన్చార్జి నస్పూరి తిరుపతి,కాంట్రాక్టర్ సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సాయినగర్ సబ్ స్టేషన్ లో 11 కెవి ఫీడర్లను ప్రారంభించిన హబ్సిగూడ ఎస్.ఈ.బ్రహ్మం



**ఉప్పల్,మార్చి12 (సూర్యరేఖ)** బోడుప్పల్,చిల్కానగర్ పరిధిలోగల 33/11 కె.వి. సాయి నగర్ సబ్ స్టేషన్ లో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రెండు కొత్త 11 కెవి ఫీడర్లను సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆపరేషన్ సర్కిల్ హబ్సిగూడ పి.బ్రహ్మం చేతుల మీదుగా మంగళవారం సాయంత్రం ప్రారంభించారు.ఈ ఫీడర్ల ద్వారా 4 వేల మంది వినియోగదారులకి మేలు జరుగుతుందని,భవిష్యత్తులో ఎటువంటి లోవోల్టేజ్ సమస్య తలెత్తదని స్పష్టం చేశారు.బోడుప్పల్, చిల్కానగర్ పరిధిలోని 33/11కేవీ.బోడుప్పల్ 33/11 కే.వీ.సాయినగర్ సబ్ స్టేషన్ లలో ఇప్పటికే నాలుగు కోట్ల రూపాయలతో రెండు 8 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో రెండు 12.5 ఎం వి ఏ. పవర్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ అధికారులు తెలిపారు.నాలుగు కోట్ల రూపాయలతో అదనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లతో పాటు ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంచడం జరిగిందని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిఈ టెక్నికల్ సూర్యనారాయణ, సుబ్బారావు, డివిజనల్ ఇంజనీర్ ఆపరేష న్ఆపరేషన్,డివిజనల్ ఇంజనీర్ ప్రొటెక్షన్,చిలుకా నగర్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ వారసుల ముందస్తు అరెస్టులు..




**నిజాంపేట,మార్చి12(సూర్యరేఖ)** మండల కేంద్రంలో బుధవారం ఉదయం వీఆర్ఏ వారసులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వీఆర్ఏల జేఏసీ పిలుపు మేరకు వీఆర్ఏ వారసుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ గాంధీభవన్ కి వెళ్తున్న తరుణంలో పోలీసులు గృహనిర్బంధం చేసి అరెస్ట్ చేయడం దారుణమంటూ అక్రమ అరెస్టులకు నిరసన తెలిపా రు.త్వరలోనే శాంతియుతంగా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాన్ని అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు నవీన్,తాడెం తిరుపతి, భాస్కర్,అనిల్,అజీజ్ మియా,ఉన్నారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్న నిజాంపేట మండల వాసి..



**నిజాంపేట,మార్చి12(సూర్యరేఖ)** మెదక్ జిల్లా,నిజాంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందినగోషిక వెంకటేష్,తండ్రి కీ,శే,గోషిక రమేష్,ఉన్నత చదువుల కొరకు హర్యానా, హిసార్ గురు జంబేశ్వర్ విశ్వవిద్యాలయం నుండి బీటెక్ ప్రింటింగ్ ప్యాకేజ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వెంకటేష్,మార్చి 10న భారత రాష్ట్రపతి హర్యానా గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హైదరాబాదులోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగం చేస్తున్నానని తన కృషికి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ప్రోత్సహంతో రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం తీసుకోవడంసంతోషంగా ఉందన్నారు.దీంతో వారి కుటుంబ సభ్యులు స్నేహితులు గ్రామస్తులు వెంకటేష్,ను అభినందించారు.

## విద్యుత్ అధికారుల అత్యుత్సాహం..

### ఒక నెల కరెంట్ బిల్లు చెల్లించకుంటే సరఫరా బంద్..



**రామయంపేట,మార్చి12 (సూర్యరేఖ)** విద్యుత్ శాఖ అధికారులు పేదవారిపై తమ అత్యుత్సాహాన్ని చూపిస్తున్నారు. రామయంపేట పట్టణంలో అద్దె ఇంట్లో ఉంటున్న రాజు అనే ఆయన ఒక నెల కరెంట్ బిల్లు చెల్లించాల్సి ఉంది.కేవలం 500 రూపాయలు బిల్లు చెల్లించాల్సి ఉండగా అధికారులు తక్షణమే చెల్లించాలని ఒత్తిడి జరిగింది.తనకు కొంత సమయం కావాలని ఎంత ప్రాధేయపడిన ఆ ఏరియాకు సంబంధించిన స్థానిక లైన్మెన్ వినిపించుకోకపోగా తక్షణమే కరెంట్ కట్ చేసి వెళ్లడం జరిగింది.ఒక్కొక్కరు నెలల తరబడి చెల్లించకుండా వారిని కనీసం ప్రశ్నించడం లేదని నిరుపేద అయిన తన పట్ల కావాలని ఇలా చేయడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. విద్యుత్ అధికారులు కూడా వేళల్లో ఉన్న కరెంట్ బిల్లులు వసూలు చేయడంలో ఈ ఉత్సాహం చూపడం లేదనీ బాధితుడు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.పలుకుబడి ఉన్న వ్యక్తులు ఏప్పుడు ఇస్తే అప్పుడే తీసుకుంటున్నారని విమర్శలు బలంగా వినిపిస్తున్నా యి.ఈ విషయమై విద్యుత్ షాక ఏఈ తిరుపతి రెడ్డిని అడగగా తమకు పైనుంచి ఆదే శాలు ఉన్నాయని బకాయిలు ఎక్కడ కూడా లేకుండా వసూలు చేస్తున్నామని తెలిపారు.

# మనసున్న మా రాజుగా ప్రజల మన్ననలు పొందిన.. తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్

**బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన గ్రామ ప్రజలు**



**కొల్చారం,మార్చి12 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన బుడ్డ రామయ్య బుడ్డ బాలవ్వ మనుమడు,బుడ్డ బాలయ్య పోచవ్వ దంపతుల కొడుకు బుడ్డ భాగ్యరాజ్ చందాయిపేట గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండి తనకు ఉన్న అనుభవంతో గ్రామంలో మంచిచెడులు తెలుసుకున్న భాగ్యరాజ్, సర్పంచ్ ఎన్నికల్లో ఆయన భార్య బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ 2019 వ సంవత్సరంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ గా పోటీచేసి 951మెజార్టీతో ఘన విజయం సాధించారు.అప్పటినుంచి ప్రజాసేవలో ముందుండి గ్రామాన్ని నెలకొన్న సమస్యలపై అను నిత్యం అధికారులతో అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథకంలో నడిపించే బాధ్యత తనపై వేసుకున్నారు.

**– నిరుపేదలకు అండగా..**

గ్రామంలో నిరుపేదలుగా ఉన్న వారికి నేనున్నానంటూ ఏ ఆపద వచ్చిన ఇంటికి పెద్ద కొడుకు లాగా మనసున్న మారాజు లాగా ఆదుకునే మనస్తత్వం తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ అని చెప్పుకోవచ్చు..నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్లల పెండ్లిలు అయితే ఆడపడుచుల కుటుంబానికి పుస్తె మట్టెలు తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందజేశారు.

**– మరణించిన వారికీ ఆర్థిక సాయం..**

గ్రామంలో నిరుపేద కుటుంబంలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి దశ దిశ కర్మకు 50 కేజీల బియ్యం తో పాటు వెయ్యి రూపాయలు ఆర్థిక సాయం ఎందరికికో అందజేసిన ఘనత భాగ్యరాజ్ దంపతులకు ఉంది. ఎవరైనా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారికి కూడా తనకు తోచినంత సహాయం అందించేవారు.

**– ఉత్తమ సర్పంచిగా అవార్డు...**

గ్రామ సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తించిన అధికారులు ప్రజలకు సేవ చేసిన బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మెదక్ జిల్లాలోని ఉత్తమ సర్పంచిగా ప్రజల ఆశీర్వాదాలతో ఉత్తమ అవార్డు అందుకున్నారు.

**– ప్రజల ఆశీర్వాదాలతోనే అభివృద్ధి పనులు చేశా..**

నాపై నమ్మకంతో సర్పంచిగా గెలిపించిన చందాయి పేట గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మాట్లాడుతూ...15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వివాహ వార్షికోత్సవ సందర్భంగా గ్రామ ప్రజలకు అధికారులకు పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో ఇటువంటి పెళ్లి రోజులు ఇంకెన్నో జరుపుకోవాలని, నేను చేసిన సేవలను గ్రామ ప్రజలు గుర్తించి ఆశీర్వదించాలని ,ఇకముందు జరగబోయే పనుల్లో ఉన్నత పదవులు సాధించాలని, అలాగే నాపై గ్రామ ప్రజల ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నానని బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ అన్నారు.

**–బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు..**

బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్,లకు గ్రామ ప్రజలు, మహిళలు, యువ నాయకులు,యువజన సంఘాల సభ్యులు, అధికారులు అనాధికారులు,రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరు బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు నిండు నూరేళుసుఖసంతోషాలతో ఉండాలని,ఇటువంటి పెళ్లి రోజులు ఇంకెన్నో జరుపుకోవాలని అక్షాసిస్తూ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# బెల్లంపల్లిలో రౌడీ షీటర్,లను కౌన్సెలింగ్ చేసిన ఏసిపి రవికుమార్





**బెల్లంపల్లి,మార్చి11 (సూర్యరేఖ)** బెల్లంపల్లి రూరల్ సర్కిల్లోని రౌడీషీటర్లకు పిలిపించి బెల్లంపల్లి రూరల్ సిఐ ఆఫీసులో కౌన్సిలింగ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ...అందరూ సత్రువర్త తోటి ఉండాలని, ఎవరు కూడా లా అండ్ ఆర్డర్ ఇష్యులు చేయకూడదని చెప్పారు.ఎటువంటి భూ సెటిల్మెంట్లు చేయకూడదని, భవిష్యత్తులో ఎటువంటి గొడవల్లో తలదూర్చొద్దని హెచ్చరించారు.ఏదైనా సమాచారం ఉంటే పోలీసులతో దృష్టికి తీసుకురావాలని సూచించారు.అంతేగాని ఎటువంటి గొడవలకు వెళ్ళవద్దని తెలిపారు.సత్రువర్తన కలిగిన వారు పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని,ఎవరైతే సత్రువర్తనతో కలిగి ఉంటారో వారి రౌడీ షీట్ తొలగిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లక్ష్మారెడ్డి కాలనీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..





**హాజరైన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,మార్చి 12 (సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డివిజన్ లోని లక్ష్మారెడ్డి కాలనీలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.కాలనీల్లోని మహిళలందరూ ఒక చోటకి చేరుకొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మేకల హనుమంత్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ అనల హనుమంత్ రెడ్డి,శామీర్పేట్ ధర్మరెడ్డి,శామీర్పేట్ యదిరెడ్డి,స్వరూప,మేకల రజినీ,కె.మంజుల,మేకల సుశీల, మందుముల అంజిరెడ్డి, మేకల వెంకట్ రెడ్డి,గోనె ప్రేమ్ సాగర్, వెంకటయ్యగౌడ్,జగన్ మోహన్ రెడ్డి,సల్ల మల్లరెడ్డి, బొంగు రమేష్,లాలాపేట్ నర్సింహా రెడ్డి,నారాయణ గౌడ్, లింగరెడ్డి,మేకల దయాసాగర్ రెడ్డి,శంసుందర్ రెడ్డి,వీరేశం గుప్తా,లక్ష్మి నర్సింహా పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన బీఆర్ ఎస్ నాయకులు..




**రామాయంపేట,మార్చి12 (సూర్యరేఖ)** ఇటీవల అనారోగ్యంతో మరణించిన రామయంపేట మండల లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మంగలి భూమయ్య కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ నాయకులకు ఆర్థిక సాయం అందజేశారు. భూమయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న మెదక్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ టీసీ మైస గౌడు,బాలయ్య,మల్లేశం,విజయభాస్కర్ రెడ్డి,కాట్రాల బిక్షపతి,రాజేందర్ గుప్త,మాజీ ఉపసర్పంచ్ స్రవంతి రాజేందర్,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు వినతి పత్రం అందించిన ప్రభావిత గ్రామ రైతులు



**బెల్లంపల్లి,మార్చి11(సూర్యరేఖ)** నిజామాబాద్ లోని తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రీజనల్ ఆఫీస్ లో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ లక్ష్మణ్ ప్రసాద్ ని గ్రామ రైతులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రైతులు శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు ద్వారా ప్రభావిత గ్రామాల్లో జరుగుతున్న కాలుష్యాలను,నష్టాలను వివరించి లాంగ్ వాల్ ప్రాజెక్టు ఎక్స్ టెన్షన్ పర్యావరణ అనుమతులను ఇవ్వకుండా తద్వారా ప్రాజెక్టు రద్దు చేయాలని కోరారు.అనంతరం వినతి పత్రాన్ని గ్రామాల రైతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగతి సత్యనారాయణ,రామగౌని అశోక్ గౌడ్ సింగతి రవి,బాకం సుమన్,గోమాస వినోద్ కుమార్, సదువుల వెంకటరమణ,బుక్య రాజు,బోయినపల్లి మధుకర్,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు..

**టిపిసిసిఓబిసి స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్**



**బెల్లంపల్లి,మార్చి 11(సూర్యరేఖ)** హైదరాబాద్ టిపిసిసి సెక్రెటరీ,ట్రస్టీ మాజీ ఉజ్జయిని మహంకాళి టెంపుల్ సికింద్రాబాద్,టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు శ్రీ చుక్క బాబు కుమారుడు హేమంత్ కుమార్– శివాని,ల వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఏ.మొండి తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ ని రికార్డు తనిఖీ చేసిన డీసీపీ





**బెల్లంపల్లి,మార్చి12 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని 1 టౌన్ పోలీస్ స్టేషన్ ను మంచిర్యాల డిసిపి భాస్కర్ బుధవారం సందర్శించారు.పోలీస్ స్టేషన్ లోని రికార్డ్స్ ని పరిశీలించారు.అనంతరం బజార్ నుంచి కాంటా చౌరస్తా వరకు రోడ్లపై ఇబ్బందికరంగా ఏర్పాటుచేసిన వ్యాపార సముదాయాలను,తోపుడు బండ్లపై ఏసిపి రవికుమార్ తో చర్చించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ...అతి త్వరలో బజార్ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులను నియమించి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా చర్యలు తీసుకుంటామన్నారు.హెూలీ, రంజాన్ పండుగల దృశ్య ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.పండుగలను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసీబీ రవికుమార్ వన్ టౌన్ సీఐ దేవయ్య,వన్ టౌన్ ఎస్ఐ,పోలీస్ సిబ్బంది,ఇతరులు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేని సెల్ఫోన్ టవర్ ఏర్పాటును అడ్డుకుంటాం

**కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్**

**ఉప్పల్,మార్చి 12 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లో శివాలయం పక్కన ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ని వ్యతిరేకిస్తూ బస్తీ ప్రజలు కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ కార్యాలయానికి వెళ్లి కార్పొరేటర్ కి సెల్ టవర్ ఏర్పాటు చేసే దాన్ని వ్యతిరేకిస్తూ సెల్ టవర్ ని అక్రమంగా నిర్మిస్తున్నారని దాని తొలగించాలని వారికి విన్నవించుకోవడం జరిగింది.కార్పొరేటర్ గీతా ప్రవీణ్ స్పందిస్తూ వచ్చిన బస్తీ వాసులతో కలిసి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుని కలిసి రాతపూర్వకంగా కమిషనర్ కి అక్రమంగా నిర్మిస్తున్న సెల్ టవర్ ని తొలగించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ని వెంటనే తొలగించాలని లేని పక్షాన డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలోనే బస్తీ వాసులతో పాటు కూర్చొని నిరసనగా ధర్నా చేస్తానని డిప్యూటీ కమిషనర్ కు చెప్పడం జరిగింది.డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు వెంటనే స్పందిస్తూ సెల్ టవర్ నిర్మిస్తున్న వారిని పిలిపించి వారి వద్దనున్న అనుమతి పత్రాలను పరిశీలిస్తానని తెలుపుతూ అదేవిధంగా టౌన్ ప్లానింగ్ వారికి సెల్ టవర్ నిర్మిస్తున్న భవనం యజమానిని వారి దగ్గర ఉన్న భవన నిర్మాణ పర్మిషన్ పత్రాలను తెప్పించి




పరిశీలించాల్సిందిగా ఆదేశించడం జరిగింది.సెల్ టవర్ నిర్మిస్తున్న భవనానికి అనుమతి లేకుంటే వెంటనే సెల్ టవర్ ని తొలగిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. విద్యుత్ అధికారి ఏ డి ఈ కి ఫోన్లో మాట్లాడుతూ అనుమతి లేని భవనాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వకండని తెలుపుతూ సెల్ టవర్ నిర్మిస్తున్న భవనానికి అనుమతి లేకుంటే వెంటనే విద్యుత్ కనెక్షన్ తొలగించాలని విద్యుత్ అధికారి డిఈ కి ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ఎండి షఫీ, ఎండి గౌస్, శ్యామ్,బంటి గౌడ్, బస్తీ వాసులు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేసే నాయకున్ని మరవడం బాధాకరం. నౌ సి లాల్ లాల్ నాయక్..



**కామారెడ్డి,మార్చి12(సూర్యరేఖ)** ప్రజలకు సేవ చేసే నాయకుడు తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీకి ఎమ్మెల్సీ ఇవ్వకపోవడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మాచారెడ్డి మండల అధ్యక్షులు నౌసిలాల్ నాయక్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు తన సొంత డబ్బులతో కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చేరువయ్యారు.కరోనా టైంలో ప్రజలందరికీ ఉచితంగా సిలిండర్లు అందజేసి ప్రజల ప్రాణాలు కాపాడారు.కుల మతాలకు అతీతంగా గ్రామ గ్రామాన పలు దేవస్థానాలకు విరాళాలు అందజేసిన నేత అలాంటి నేతను కాంగ్రెస్ పార్టీ మరవడం చాలా బాధాకరమని నౌసీలాల్ నాయక్ అన్నారు.45 సంవత్సరాలుగా పార్టీకి విధేయుడుగా పని చేసి ప్రజల మన్ననలు పొందిన నాయకునికి మరోసారి ఆలోచించి ఎమ్మెల్సీ ఇచ్చి తెలంగాణ మంత్రివర్గంలో చోటు కల్పించాలని,ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ విన్నపించుకున్నారు.కాంగ్రెస్ అంటే షబ్బీర్ అలీ అంటే కాంగ్రెస్ ఇది కామారెడ్డి నియోజకవర్గంలో పరిస్థితి పార్టీలకతీతంగా కామారెడ్డి నియోజకవర్గ ఆయన సేవలు మరువలేనివి,అధికారం లేకున్నా తను ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై ఉన్న నేత షబ్బీర్ అలీ అని కొనియాడారు.తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పునరాలోచించి షబ్బీర్ అలీకి న్యాయం చేయాలని ఆయన కోరారు.

# అమర వీరులను స్మరించుకుంటూ ఎస్ఎఫ్ఐ ఉప్పల్ లో భారీ ర్యాలీ








**ఉప్పల్,మార్చి 12 (సూర్యరేఖ)** భగత్ సింగ్,రాజ్గురు,సుఖదేవ్ అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడానికి వారి విప్లవాత్మక భావజాలాన్ని గుర్తుచేసేందుకు ఉప్పల్ మండల ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులు,యువకులు భారీగా పాల్గొని జైభగత్ సింగ్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అవినాష్,జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ...భగత్ సింగ్,రాజ్గురు, సుఖదేవ్లు చూపిన త్యాగ మార్గం ఇప్పటికీ ఆదర్శప్రాయమైందని పేర్కొన్నారు. విద్యార్థుల హక్కుల కోసం,నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడానికి, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడే విధంగా వీరి స్ఫూర్తిని మనం అనుసరించాలి." అని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ ఉప్పల్ మండల అధ్యక్షుడు సాయి, కార్యదర్శి శ్రీమాన్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం, ప్రైవేటీకరణ, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఎస్ఎఫ్ఐ కట్టుబడి ఉంటుందని వారు స్పష్టం చేశారు.ఈ ర్యాలీ ద్వారా విద్యార్థులు సామాజిక న్యాయం, లౌకికవాదం, సమాజవాదం సిద్ధాంతాలను పాటిస్తూ సమాజ మార్పు కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భగత,సహాయకర్దర్శి శ్యామ్,జిల్లా కమిటీ సభ్యులు మనీష్,ఉప్పల్ మండల్ కమిటీ సభ్యులు అజయ్, రాజేష్,గిరి,సాయి,రాకేష్,సాయి రామ్, రామచరణ్, ప్రణీత్, సాయితేజ,జి.సంజయ్,బి.సంజయ్,వర్షిత్,నీరజ్,సాను,అనిల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -2 లో సత్తా చాటిన బొడ్డు తిరుపతి..



**మందమర్రి,మార్చి 12 (సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన గ్రూప్-2 పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని ప్రాణహిత కాలనీ (షీర్కే) కు చెందిన బొడ్డు భూమయ్య - పోషక్క దంపతుల కుమారుడు బొడ్డు తిరుపతి రాష్ట్ర స్థాయిలో 77వ ర్యాంకు సాధించి మందమర్రి పేరును రాష్ట్ర స్థాయిలో తీసుకువెళ్లాడు.ఒకవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరోవైపు గ్రూప్ 2 కోసం సంసిద్ధమయ్యాడు.ఉన్నత స్థాయి ఉద్యోగం చేయాలనే ఒక లక్ష్యంతో ముందుకు సాగాడు సాధించాడు.చిన్నతనం నుంచి చదువుపై ఆసక్తి ఉన్న తిరుపతి తాజాగా వెల్లడైన గ్రూప్ 2 ఫలితాల్లో అత్యున్నత ర్యాంకు సాధించి తన సత్తా చాటుకున్నాడు.గతంలో సింగరేణి యాజమాన్యం నిర్వహించిన జేఎంఈటి పరీక్షలలో 2వ ర్యాంకు సాధించి సింగరేణిలో ఉద్యోగం సాధించిన తిరుపతి సంతృప్తి లేకపోవడంతో రాజీనామా చేశాడు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం గతంలో నిర్వహించిన గ్రూప్ 4 ఫలితాల్లో మంచి ర్యాంకు సాధించి క్యాతనపల్లి మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నాడు. సామాజిక మాధ్యమాల జోలికి వెళ్లకుండా పక్క ప్రణాళికతో కష్టపడి చదివితే విజయం దానంతట అదే వస్తుందని తిరుపతి అంటున్నాడు.ఉత్తమ ర్యాంకు సాధించడంతో కుటుంబ సభ్యులు,మిత్రులు అభినందనల వర్షం కురిపించారు.

# ఆవిర్భావ సభ విజయవంతం చేద్దాం గాంధీ నాయక్.





**కామారెడ్డి,మార్చి 12(సూర్యరేఖ)** ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ విజయవంతం చేద్దామని కామారెడ్డి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు గాంధీ నాయక్ జన సైనికులకు పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలిచి 100% స్ట్రైక్ సాధించింది ఇక ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక మొదటిసారి జనసేన పార్టీ ఆవిర్భావ సభ ఘనంగా జరుపుకుందామని ఆయన అన్నారు. జనసేన అధి నేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు క్రమశిక్షణతో వెళ్లి సభను విజయ వంతం చేద్దామని ఆయన జన సైనికులకు పిలుపునిచ్చారు.మాకు అన్ని విధాల సహకరిస్తున్న జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు నక్క మల్లేశంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రెచ్చిపోతున్న ఇసుక మాఫియా..



**కామారెడ్డి,మార్చి 12( సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో ఇసుక మొరం మాఫియా రోజు రోజుకు రెచ్చిపోతుంది.అధికార పార్టీ నేతల అండదండలతో అడ్డు అదుపు లేకుండా ప్రతి నెల కోట్లలో ఇసుక మరో రవాణా చేస్తుంది.కామారెడ్డి జిల్లాలో గ్రామాల్లో విచ్చలవిడిగా ఇసుకను జెసిబిలు పెట్టి తవ్వుతున్నారు.ఆయా గ్రామాల ప్రజలను పలుకుబడి ఉన్న నేతలను వివిధ రాజకీయ పార్టీల నాయకులను ముడుపులతో మేనేజ్ చేసి దర్జాగా వారి అక్రమ ఇసుక దందాను సాగిస్తున్నారు. అధికారులకు ప్రతినెల వేళలో ముడుపులు ఇస్తూ ఎక్కడ ఎలాంటి అవాంతరాలు ఎదురవకుండా ఇసుక దందాను మూడు టిప్పర్లు 6 ట్రాక్టర్లు చందంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.కామారెడ్డి జిల్లాలోని కోటగిరి బీర్కూర్ పోతంగల్ బాన్సువాడ పరిధిలోని మంజీరా నది పరివాహక ప్రాంతాల్లోని ఇసుక రీచ్ ఇలా నుండి విచ్చలవిడిగా నిర్మితిగా ఇసుకను దొంగలిస్తున్నారు.ఇసుక రీచులా నుంచి అడ్డగోలుగా ఇసుకను తవ్వి వివిధ ప్రాంతాల్లో ఆ ఇసుకను గుట్టలుగా డంపు చేస్తూ రాత్రివేళలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.ఒక్కో ట్రాక్టర్ ఇసుక లోడ్ ను 6000 నుండి 8000 వరకు అమ్ముతున్నారు. ఇసుక మాఫియా కూడా సిండికేట్ కావడంతో గతంలో రూ.2 వేలు కుదరకే ఇసుక ప్రస్తుతం రూ.6 వెలకు దొరుకుతుంది.అలాగే మురందందా కూడా జోరుగానే సాగుతోంది.కామారెడ్డి జిల్లాలో అక్రమ దందా జోరుగా సాగుతోంది.చెరువు నుండి మరో తరలిస్తున్న అడ్డుకునేందుకు అధికారులు సాహసం చేయడం లేదు.సారవంతమైన మట్టిని తవ్వి వెంచర్లకు ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు.

## బాధితునికి ఎల్ఓసి అందజేత..



**శివంపేట,మార్చి 12 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని పిలుట్ల గ్రామానికి చెందిన దాసరి భూమయ్య అనారోగ్య నిమ్స్ హాస్పిటల్లో చేరడం జరిగింది.ఇట్టి విషయాన్ని మన ప్రియతమ నాయకురాలు ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డికి తెలియజేయడం జరిగింది.ఖర్చుల కొరకు రెండు లక్షల ఎల్ఓసి ఇప్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింత స్వామి,ముంద్రాతి బాలయ్య,దేవాలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్,బుర్ర పోచగౌడ్,బోన్ పుల్లయ్య,జనముల గణేష్,కమ్మరి సురేష్,సంద్ర సత్యనారాయణ,చింత శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నాం





**సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**గండిపేట్,మార్చి12** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో మున్సిపాలిటీలను ప్రత్యేక చొరవతో అభివృద్ధి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.నార్సింగి మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తామని తెలిపారు.బుధవారం నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నార్సింగ్ మున్సిపాలిటీ ప్రాంతం సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్డు నెట్వర్క్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయుట,కాలనీలలో దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించుట లక్ష్యమని అన్నారు.రూ.81 కోట్లతో మున్సిపల్ లో ఆవశ్యకమైన అభివృద్ధి పనులను త్వరితగతిన చేయుటకు ఆదేశించామన్నారు.రూ.20 కోట్లతో కోకాపేట్ విజేత సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న బ్రిడ్జి నిర్మాణంతో పాటు అప్రోచ్ రోడ్డు అభివృద్ధి సుందరీకరణ,రూ.11.50 కోట్లతో రాయల్ ఫంక్షన్ హాల్ నుండి నార్సింగ్ జంక్షన్ వరకు ప్రస్తుతం ఉన్న బీటీ రోడ్డు వెడల్పు,ఫుట్ పాత్ నిర్మాణం డివైడర్ నిర్మాణం, రూ.13 కోట్లతో కోకాపేట్ సర్కిల్ నుండి గండిపేట్ సాయిబాబా గుడి వరకు బీటీ రోడ్డు వెడల్పు,ఫుట్పాత్ నిర్మాణం డివైడర్ నిర్మాణం,రూ.10 కోట్లతో మంచిర్యాల బాలాజీనగర్ లో మెయిన్ రోడ్డు కల్వర్టు నుండి మూసీ నది వరకు బాక్స్ నిర్మాణం,రూ.1.50 కోట్లతో నార్సింగిలో ఆవు దూడ జంక్షన్ నిర్మాణం,రూ.8 కోట్లతో నార్సింగ్ లో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేయుట,రూ.5 కోట్లతో నార్సింగిలో మూడు ఎకరాలలో పిల్లలకి పెద్దలకు అనువుగా తగు సౌకర్యాలతో పార్కుని ఏర్పాటు చేయుట,అల్లు స్టూడియో నుంచి గ్లోబల్ హెడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం,మంచి రేవులలో 2 జంక్షన్ల నిర్మాణం, పుల్కాపూర్ నాలా పునరుద్ధరణ నార్సింగి పురపాలక సంఘ పరిధిలో ఇదివరకే మొదలు పెట్టి అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పూర్తి చేయుట,నార్సింగిలో రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేయుట వంటి పనులన్నీ త్వరితగతిన చేపట్టుటకు కమిషనర్ ను ఆదేశించామన్నారు.పనులన్నీ త్వరితగతిన చేపట్టడానికి కమిషనర్‌కు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ముదిరాజ్ కమిషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్,నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్,గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ మల్లేశం,మున్సిపల్ ఎక్స్ చైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు,నార్సింగ్ పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి,డీఈ నరేష్,టీపీవో తదితరులు పాల్గొన్నారు.




## వాసవి అట్లాంటిస్ ఆర్ఎంసీ ప్లాంట్‌ను మూసివేయాలని హైకోర్టు తీర్పు హర్షణీయం






**ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు**

**మణికొండ,మార్చి12** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వాసవి అట్లాంటిస్ ఆర్ఎంసీ ప్లాంట్ ను మూసివేయాలని హైకోర్టులో ఆదేశాలు ఇవ్వడం సంతోషకరమని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు అన్నారు. బుధవారం ది సిటిజన్స్ కౌన్సిల్,హాల్ మార్క్ విసినియా గౌతమ్,మైహెూం అవతార్ సుబ్బారెడ్డిలు హైకోర్టులో పిటిషన్ వేయడంతో కోర్టు సానుకూల స్పందనపై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత 3 సంవత్సరాలుగా ఇక్కడి ప్రజలు దుమ్ము,దూళి, వాయువు,శబ్ద కాలుష్యంతో నానా తిప్పలు పడుతున్నట్లు తెలిపారు.స్థానికుల సహకారంతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టినా,తలపెట్టిన కృషి గుర్తించనప్పటికీ తమకు నేటికీ న్యాయం జరిగిందన్నారు.సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తినట్లు స్తబ్దుగా ఉండి తమాషా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు.విసిగిపోయిన తాము హైకోర్టులో 2 రోజులు వాదోపవాదాలు విని ప్రజల బాగోగులను దృష్టిలో పెట్టుకొని ప్రజల అనారోగ్య సమస్యలకు వారు హాస్పిటల్లో పడుతున్న ఇబ్బందులను విని,పసిపిల్లలు వారి తల్లిదండ్రుల ఆవేదనను విని,వయోజన వృద్దుల క్షేమం కోరి ప్రజల గొంతుకు మద్దతు తెలుపుతూ తీర్పు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.ప్రజల సమస్యలను తీర్చడానికి ది సిటిజన్స్ కౌన్సిల్ తరపున తాము పని చేస్తామని వెల్లడించారు.

# హెూలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు..**
**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

**మెదక్,మార్చి12(సూర్యరేఖ)** జిల్లా ప్రజలు హెూలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.హెూలీ పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలియ జేశారు.జిల్లా పోలీసు కార్యలయంలో బుధవారం ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనాలు నడపి జరిమానాలకు,రోడ్డు ప్రమాదలకు కారకులై జైలు పలు కావద్దు అని అన్నారు.హెూలీ పండగ వేళ మన తోటి అడపడుచులపట్ల గౌరవప్రదంగా నడుచుకోవాలని పండగ వెళ అనవసరంగా కొత్త చిక్కులు కొని తెచ్చుకోవద్దు అని అన్నారు.గొడవలకు (అల్లర్లకు) పాల్పడితే అస్సలు ఉపేక్షించేది లేదు అని,చర్యలు తీవ్రంగా ఉంటాయి అని అన్నారు.గతంలో పండగ వేళ మద్యం మత్తులో చెరువులు,కుంటాల వద్ద స్నానాలకు వెళ్ళి ప్రమాదలకు గురి అయి ఎన్నో కుటుంబాలకు విషాదన్ని మిగిల్చారని అన్నారు.మద్యం మత్తులో ఎవరు కూడా చెరువులు కుంటాల వద్దకు వెళ్ళి ప్రమాదలకు గురి కావద్దు అని అన్నారు.చిన్న పిల్లలు తమ తల్లి తండ్రుల సమక్షంలోనే స్నానాలుకు వెళ్లాలని,అతి ఉత్సహంతో ప్రమాదలకు గురి కవద్దు అని తెలిపారు.పిల్లల కదలికల పట్ల తల్లిదండ్రులు భాద్యతగా దృష్టి పెట్టలని,మీ పిల్లల భవిష్యత్తు మీ చేతిలోనే ఉంటుందని అని వెల్లడించారు.మన ఆనందం శాశ్వతం కావాలి,కానీ క్షణికానందంకోసం హెూలీ పండగ వేళ తప్పులు చేసినా, ప్రమాదాల బారినపడిన,మీ అజాగ్రత్త వల్ల మరొకరు ప్రమాదానికి గురైనా మీ కుటుంబం మొత్తానికి హెూలీ పండగ ఓ..చేదుజ్ఞాపకంగా మిగిలిపోతుందని తెలిపారు. మద్యాహ్నం 12 గంటల వరకు జరుపుకొని తరవాత ఎవరు రోడ్ల పైకి రాకుండా ఎవరి ఇంటి వద్ద వారు సంతోషంగా జర్పుకోవాలని సూచించారు.ఈ హెూలీ పండగ మీ జీవితాన్ని రంగులమయం చేయాలని కోరుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.



## రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గా డాక్టర్ జైపాల్ రెడ్డి



**కామారెడ్డి,మార్చి 12( సూర్యరేఖ)** కామారెడ్డి రక్తదాతల సమూహ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్గా నియమితులైన ఆర్కే విద్యాసంస్థల సిఈఓ డాక్టర్ జైపాల్ రెడ్డిని కామారెడ్డి రక్తదాతల సమూహం ఫౌండర్ ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కామారెడ్డి జిల్లాకే మొట్ట మొదటిసారిగా రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గా డాక్టర్ జైపాల్ రెడ్డి నియామకం అభినందనీయమని అన్నారు.వేసవికాలం దృష్టిలో పెట్టుకొని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్త దాన శిబిరాలను మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలను రోటరీ క్లబ్ ద్వారా నిర్వహించాలని ఆయన కోరారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా..



**శివంపేట,మార్చి12 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని పోతుల బొగుడ గ్రామంలో ఇటీవల బీఆర్ఎస్ నాయకులు చాకలి శేఖర్ పెద్దమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న అపద్బాంధవుడు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధులనుండి రూ.5 వేలు ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పత్రాల ప్రశాంత్ గౌడ్,మల్కాని నాగరాజుగౌడ్,చింతల శివకుమార్,మంద అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సాయం

**వంగేటి లక్ష్మారెడ్డి**



**తుర్కయంజాల్,ఫిబ్రవరి 12 (సూర్యరేఖ)** ఇటీవల ఆకస్మికంగా చనిపోయిన విశాలాంధ్ర దినపత్రిక విలేకరి సూరేపల్లి శ్రీనివాస్ కుటుంబానికి రంగారెడ్డి జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి రూ.11వేలు ఆర్థిక సాయం అందజేశారు. తుర్కయంజాల్ జర్నలిస్ట్ కాలనీలో నివాసంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులను వంగేటి లక్ష్మారెడ్డి పరామర్శించారు.తాము ఉన్నామని వారికి భరోసా కల్పించారు.ఏ అవసరం వచ్చినా తమను సంప్రదించాలని సూచించారు. బీజేపీ నాయకులు కందాల బలదేవరెడ్డి తదితరులు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో కాటమయ్యకు పూజలు



**ముత్తారం,ఫిబ్రవరి12(సూర్యరేఖ)** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కాటమయ్యకు గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా పూజలు నిర్వహించారు.గ్రామంలో గల కాటమయ్య విగ్రహానికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు వీరగోని సంతోష్ గౌడ్,బోనగాని సాగర్ గౌడ్,బోనగాని బల్లయ్య గౌడ్,కూనూరి సత్యనారాయణ గౌడ్,బోనగాని మొగిలి గౌడ్,గట్టు సదయ్య గౌడ్,గట్టు రమేష్ గౌడ్,రంగు సతీష్ గౌడ్,సట్ల సతీష్ గౌడ్,వీరగోని అంజి గౌడ్,కూనూరి క్రాంతి గౌడ్,రంగు సారయ్య గౌడ్ లతో పాటు అధిక సంఖ్యలో గౌడ కులస్తులు పాల్గొన్నారు.

సూర్య తెలుగు దినపత్రిక



# నైపుణ్యాభివృద్ధి తోనే విద్యార్థులకు బంగారు భవిష్యతు





**తెలంగాణ ఉద్యానవర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి**

**వనపర్తి,మార్చి 12** రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అవసరమైన కూరగాయలు అలాగే పండ్లు సొంతంగా పాఠశాలలో పెంచుకోవడానికి 'ఉద్యాన మోడల్' అభివృద్ధి చేస్తున్నామని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు.ఆధునిక పరిజ్ఞానంతో కూడిన నైపుణ్యాభివృద్ధితోనే విద్యార్థులు బంగారు భవిష్యత్తు సొంతం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.ఎక్క గ్రూపు ఫౌండేషన్తో కలిపి వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని మోజెర్లలో గల ఉద్యాన కళాశాల వేదికగా ఏర్పాటు చేసిన కెరీర్ ట్రైనింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పోటీ ప్రపంచంలో నైపుణ్యంతో పాటు పర్సనల్ డెవలప్మెంట్ ముఖ్యపాత్ర వహిస్తున్నాయని అన్నారు.ప్రతి కళాశాలలో పోటీ పరీక్షలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులతో కోచింగ్ ఏర్పాటు చేస్తాము అని వైస్ ఛాన్సర్ రాజిరెడ్డి అన్నారు.

**- వేసవిలో మొక్కల సాంద్రత పెంచండి,నీటి కుంటలు నిర్వహించండి..**

అనంతరం ఉద్యాన విద్యార్థుల అవగాహన క్షేత్రాలను పరిశీలించి మొక్కల సాంద్రత పెంచితే వేసవిలో తోట పంటలను రక్షించ వచ్చని తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక భూములు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో భూసార పరీక్షలు చేపట్టిన తర్వాతే ఉద్యాన తోటలు పెంచుకోవాలన్నారు. ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో మామిడి,నేరేడు,దానిమ్మ, ఫిగ్,సీతాఫలం వంటి పండ్ల తోటల్లో అంటు మొక్కల ఉత్పత్తి చేసి రైతులకు అందిస్తామని తెలిపారు. తోటల్లో నీటి కుంటలు నిర్వహణతో వేసవిలో పంటలను కాపాడుకోవచ్చని డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. ఉద్యాన ఆధారిత పరిశ్రమలు, వ్యాపారాత్మక అవకాశం ఉన్న ఉత్పత్తులపై దృష్టి సారించాలని విద్యార్థులను కోరారు. విద్యార్థి ఉద్యాన అంకుర పరిశ్రమల ఏర్పాటుకు యూనివర్సిటీ నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థినులకు అదనపు గదుల నిర్మాణం త్వరలోనే చేపడతామని తెలిపారు.అన్ని ఉద్యాన పంటలపై అవగాహన కోసం వివిధ జిల్లాలు,రాష్ట్రాలకు స్టూడెంట్స్ ఎక్స్పోజర్ విజిట్స్ ఏర్పాటు చేస్తామన్నారు.



**- అందుబాటులోకి భారత వాతావరణ కేంద్రం ఆటోమేటిక్ వెదర్ స్టేషన్..**

భారత వాతావరణ కేంద్రం ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ ప్రారంభించిన వైస్ ఛాన్సర్ త్వరలోనే ఖచ్చితమైన వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలతో రైతులకు చీడపీడల నివారణ,సాగులో మెలకువలు విశ్వవిద్యాలయం అందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.నూతనంగా ప్రారంభించిన ఆటోమేటిక్ వెదర్ రిజిస్ట్రేషన్తో ఉష్ణోగ్రత, గాలిలో తేమ,వర్షపాతం, గాలి దిశ,సూర్యరష్మి, సంబంధించిన అంశాలు ఇక స్థానికంగా ఉద్యాన కళాశాల నుంచి రైతులకు జిల్లా వ్యాప్తంగా అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ భగవాన్, అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య,ఎస్టేట్ ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి,అడ్వైజర్ వీరాంజనేయులు, డాక్టర్ షహనాజ్, పూర్ణిమ మిశ్రా,శ్రీనివాస్,శంకర్ స్వామి, గౌతమి, విద్యా, నవ్య శ్వేత,భాస్కర్, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాడీ బిల్డింగ్ పోటీలో సత్తా చాటిన జీకే ఫిట్నెస్ హబ్ శిక్షకులు



**మందమర్రి,మార్చి12(సూర్య రేఖ)** మంచిర్యాల జిల్లా నస్పూర్ లో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీలో మందమర్రి పట్టణానికి చెందిన జికే ఫిట్నెస్ హబ్ నుంచి శిక్షణ పొందిన యువకులు విష్ణు,తేజ లు జిమ్ పోటీలో పాల్గొని తమ సత్తా చాటారు.ఇద్దరూ కూడా అటు చదువులో రాణిస్తూ ఇటు దారుఢ్యంపై దృష్టి సారించి క్రీడల్లోనూ తమ ప్రతిభ చూపుతూ పలు విభాగాలలో బహుమతులు సాధించారని ఫిట్నెస్ హబ్ నిర్వాహకులు బుధవారం తెలిపారు.జిల్లాలోని నస్పూర్లో నిర్వహించిన జిమ్ పోటీలలో బరువు విభాగంలో విష్ణు ఒకటవ స్థానం సాధించాడని,అలాగే మిస్టర్ మంచిర్యాలలో రెండోవ స్థానం,ఛాంపియన్స్ ఆఫ్ ఛాంపియన్స్ లలో అదిలాబాద్ నుండి రెండో స్థానం సాధించారని,అదేవిధంగా తేజ జూనియర్ విభాగంలో 9వ స్థానం సాధించారన్నారు.అలాగే రూ.6 వేల రూపాయల ప్రైజ్ మనీ కూడా గెలుచుకున్నారని తెలిపారు.విష్ణు,తేజ ఇద్దరి కృషి,క్రీడలపై వారికున్న అంకితభావం పట్ల తాము చాలా గర్వపడుతున్నామని,ఈ విజయాలు అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.తమ విజయానికి దోహదపడిన జీకే ఫిట్నెస్ హబ్ శిక్షకులకు విష్ణు,తేజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా విష్ణు,తేజలను నిర్వాహకులు,మిత్రులు అభినందించారు.

## మైనార్టీ పెద్దలకు యువకులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన సురేష్ పాటిల్





**ఆందోల్,మార్చి12(సూర్యారేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సింగితం గ్రామ మైనార్టీ పెద్దలకు సోదరులకు ఇఫ్తార్ విందు సురేష్ పాటిల్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రంజాన్ పవిత్ర మాసంలో మైనారిటీ సోదరులు ఒక నెల రోజులు ఉపవాసంతో ఉండడం చాలా గ్రామానికి చాలా మంచి పరిణామమని సంతోషం వ్యక్తం చేశారు.అలాగే వారికి ఎల్లవేళలా నాకు తోచిన సహాయం చేస్తానని ఇఫ్తార్ విందు ఇచ్చిన సురేష్ పాటిల్ తెలిపారు.ఈ ఇఫ్తార్ విందు ఇచ్చిన సురేష్ పటేల్ కు మైనార్టీ పెద్దలు,యువకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్,మైనార్టీ పెద్దలు,యువకులు ఎండి మారుఫ్ అలీ,తాహేర్అలీ,ఫజల్, సయ్యద్ హైమద్,కాజామైను,సుల్తాన్,రహీమ్,సాబెర్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రామయ్య,గోకరి అర్జున్ గౌడ్,అమరేందర్,అజయ్‌ల,ను మర్యాదపూర్వకంగా కలిసిన రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025





**రాజేంద్రనగర్,మార్చి12** రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025 సభ్యులు గోకరి అర్జున్ గౌడ్,చిన్నపిల్లల వైద్యానిపుణులు రామయ్య క్లినిక్ అధినేత డాక్టర్ ఎస్.అమరేందర్,యువ నాయకుడు బొలుమొల్ల అజయ్,లను మర్యాదపూర్వకంగా కలిశారు.రాజేంద్రనగర్ సర్కిల్లో జరుపుకునే జయంతి కారిగ్రామాలకు ఎల్లవేళల సహకరిస్తున్న వారిని నూతనంగా ఏర్పడ్డ రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో సన్మానించి నూతన కమిటీని పరిచయం చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ...వారి సేవలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్,జాతీయ ఎమ్మార్పీఎస్ నాయకులు వనం నర్సింహా మాదిగ,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్,కోశాధికారి మంగళారం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పంబాల రాజు,టిఆర్ శ్రీరాములు,పచ్చ నర్సింగ్ రావు,గొడుగు సంజీవ,ఎడ్లకాడి చంద్రశేఖర్,బర్ల సుమన్,కవ్వగూడెం గౌతమ్ ఆయనను కలిసిన వారిలో ఉన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని కాపాడిన వైద్యుడు..



**రామాయంపేట,మార్చి12(సూర్య రేఖ)** రామాయంపేట ప్రముఖ సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఝాన్సీ లింగాపూర్ వాసి అయిన డి.ప్రభాకర్ రెడ్డి(43) ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు.వ్యక్తి తీవ్రంగా గాయపడగా సమయస్ఫూర్తితో ఘటన స్థలానికి చేరుకొని డాక్టర్ కమల్,వారి బృందం ప్రమాదం జరిగిన సమయంలో సమీపంలో ఉన్న వారి సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు గాయపడిన వ్యక్తికి తక్షణం వైద్య సహాయం అందించి ప్రథమ చికిత్స చేసి,గుండె,ఊపిరితిత్తులకు అవసరమయ్యే కృత్రిమ శ్వాసను ఈటీ ట్యూబ్ అనే పరికరం ద్వారా కృత్రిమ శ్వాసను అందించారు.ఎమర్జెన్సీ వైద్యం కొరకై పేషంట్ కుటుంబ సభ్యుల నిర్ణయం మేరకు హైదరాబాద్ తరలించారు.ఈ సంఘటనపై డాక్టర్ కమల్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు.ప్రతి ఒక్కరూ వాహనాదారులు హెల్మెట్ ధరించడం వలన ఇలాంటి సంఘటనలను కొంత వరకైనా నివారించవచ్చుని,వారి అభిప్రాయాన్ని తెలిపారు.

# ప్రభుత్వ భూమిపై విచారణ జరిపించండి

### తహశీల్దార్‌కు వినతి పత్రం అందించిన టీపీసీసీ సీనియర్ నాయకులు ఉప్పల సంతోష్ కుమార్ గుప్తా

**గండి మైసమ్మ,మార్చి12(సూర్యరేఖ)** అక్రమ రిజిస్ట్రేషన్,ప్రభుత్వ భూములను దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని,ఈ మేరకు దుండిగల్ తహశీల్దార్ ను టీపీసీసీ సీనియర్ నాయకులు ఉప్పల సంతోష్ కుమార్ గుప్తా కోరారు.ఈ మేరకు దుండిగల్ తహశీల్దార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉప్పల సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. బహదూర్ పల్లి గ్రామంలో సర్వే నెంబర్ 227/అ/2 లో కొందరు భూ బకాసురులు 13 ఎకరాలు,వారి సొంత బినామీల పేరు మీద సుమారు రూ.200 కోట్ల భూమి కొందరు అవినీతి అధికారుల సహకారంతో వారి బినామీల పేర్లమీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు.ఇలా చేసుకోవడమే కాక అదే భూమి మరల పెద్ద కన్స్ట్రక్షన్ కంపెనీలకు డెవలప్మెంట్ కు ఇస్తున్నారన్నారు.ఈ ఒక్క సర్వే నెంబర్ 227/అ/2 లో 13 ఎకరాల డాక్యుమెంట్లు బయటకు తీశామన్నారు.ఇలా వందల కోట్ల ప్రభుత్వ భూమిని దోచుకుంటూ మరల అవినీతి అధికారుల అండతో నాలా కన్వెన్షన్ కూడా చేయించి వందల కోట్లు ప్రభుత్వానికి నష్టం చేకూర్చుతున్నారన్నారు. తమ వంద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించి సర్వే నెంబర్ 227/అ/2 లో అక్రమాలకు గురి అయిన 13 ఎకరాలు తమ ఆధీనంలోకి తీసుకొని బౌండరీలు ఏర్పాటుచేసి,ప్రభుత్వ ఆస్తిని కాపాడి ఆ భూ బకాసురుల మీద క్రిమినల్ కేసులు బుక్ చేయాలన్నారు.అన్యాక్రాంతం అయిన భూ వివరాలు త్వరలో స్వీకరించి సమర్పిస్తామని ఎమ్మార్వోకు తెలిపారు.



# భారీగా కల్తీ నిత్యవసర వస్తువుల పట్టివేత..






**నకిలీ ఉత్పత్తుల తయారీ కేంద్రంపై దాడి చేసిన రాజేంద్రనగర్ ఎస్ఓటీ బృందం.ఇద్దరు అరెస్ట్..**

**షాంపు,వాషింగ్ పౌండర్,టీ పొడర్లు సీజ్**

**రాజేంద్రనగర్,మార్చి 12** నకిలీ నిత్యవసర వస్తువులను తయారు చేసి వాటికి ప్రముఖ కంపెనీల లేబుల్స్ అంటించి వినియోగిస్తున్న కేంద్రంపై రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు.వివిధ రకాల కిరాణా వస్తువుల సీజ్ చేశారు.నిందితుడు పరారీలో ఉన్నాడని స్వాధీనం చేసుకున్న మిషనరీ,సామాగ్రిని ఎస్ఓటీ పోలీసులు మైలార్ దేవ్ పల్లి పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ మధుబన్ కాలనీలో వీరేంద్ర ఘెహ్లోట్ గదిని అద్దెకు తీసుకోని అందులో నకిలీ కల్తీ వస్తువులు ఒరిజినల్ అన్నట్లుగా ప్యాకింగ్ చేసి మార్కెట్లో విక్రయాలు కొనసాగిస్తున్నాడన్నారు. షాంపు,వాషింగ్ పౌండర్,టీ పొడర్లు వివిధ వినియోగ వస్తువులపై లేబుల్ లను ఉపయోగించుకుంటున్నారన్నారు.ఈ మేరకు హిందూస్తాన్ యూనిలివర్ కంపెనీ మేనేజర్ ఖలీల్ అహ్మద్ ఎలాంటి అనుమతులు లేకుండా వస్తువులను తయారు చేసి తమ లేబుల్సను ఉపయోగిస్తున్నారని ఫిర్యాదు చేశాడన్నారు. నిందితుడు వీరేంద్ర ఘెహ్లోట్ పరారీలో ఉన్నాడని తెలిపారు. అతడి కోసం గాలిస్తున్నామని వెల్లడించారు.ప్యాకింగ్ మెటీరియల్,స్మాల్ మిషనరీ, మెటీరియల్స్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు. కాపీ రైట్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ప్రశ్నార్థకంగా మారిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు

**నాగర్ కర్నూలు :** దక్షిణ తెలంగాణాలో పాలమూరు, నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు త్రాగునీరు అందించే బహుళార్థ సాధక ప్రాజెక్ట్ ఎస్ ఎల్ బి సి (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గం) భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. పద్దెనిమిది రోజుల క్రితం టన్నెల్ కూలిన ప్రమాద ఘటనలో ఒక మృతదేహం వెలికి తీయగా మరో ఏడుగురి ఆచూకీ ఇప్పటికి లభించలేదు. కేంద్ర,రాష్ట ప్రభుత్వాలు సంయుక్తంగా అత్యాధునిక సాంకేతికత వినియోగించి రెస్క్యూ చర్యలు చేపట్టినప్పటికి ఆశించిన ఫలితం రావడం లేదు.ఈ దుర్గటన పై ప్రజలు, ప్రతి పక్షాలనుండి భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నాగర్కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎ౦ఃఅ) టన్నెల్లో ఇటీవల జరిగిన ప్రమాదం రాష్ట్రాన్ని తీవ్రగ్భ్రాంతికి గురి చేసింది. ఫిబ్రవరి 22, 2025న ఉదయం 8:30 గంటల సమయంలో టన్నెల్ పైకప్పు కూలిపోవడంతో ఎనిమిది మంది కార్మికులు లోపల చిక్కుకుపోయారు.ఈ ఘటనపై ప్రభుత్వం, విపత్తు స్పందన బలగాలు, సైన్యం, సింగరేణి సంస్థలు తక్షణ చర్యలు చేపట్టాయి. సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. ప్రజలు, రాజకీయ నాయకులు ఈ ఘటనపై తమ స్పందనను భిన్నంగా వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సహాయక చర్యలను ప్రారంభించింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రోడ్లు భవనాలు శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. టన్నెల్లో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి అన్ని విధాలా ప్రయత్నాలు చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం నుండి ఎన్డీఆర్ఎఫ్, నేవీ, జి పి ఆర్, సింగరేణి,స్పెషల్ డాగ్ స్కాడ్ ఇతర సాంకేతిక బృందాలను కేంద్రమంత్రి ఆదేశాలతో రప్పించారు.నిరంతర రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నప్పటికి టన్నెల్ లో కురుకుపోయిన మట్టి, బురద, నీటి ఉట ల కారణంగా సహాయక చర్యలకు అడ్డంకి గా మారింది.



విపక్షాల స్పందన:

ప్రతిపక్ష పార్టీలు ఈ ఘటనపై ప్రభుత్వంపై విమర్శలు గుప్పించాయి. భారత రాష్ట్ర సమితి (ఃఖీా) నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని, ప్రాజెక్టుల్లో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై జ్యుడిషీయల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఈ ఘటనపై తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల కుటుంబాలు వారి కుటుంబ సభ్యులను సురక్షితంగా తిరిగి తీసుకు వచ్చేందుకు ప్రార్థనలు చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రజలు సహాయక చర్యలను వేగవంతం చేయాలని,ప్రమాదానికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇప్పుడున్న పరిస్థితి

ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాద ఘటన లో ప్రస్తుతం సహాయక చర్యలు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి.టన్నెల్లో మట్టి, బురద, నీరు భారీగా చేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు ప్రత్యేక వ్యూహాలతో పనిచేస్తున్నాయి. టన్నెల్ బోరింగ్ మిషన్ కూడా డామేజ్ అయ్యింది, ఇది సహాయక చర్యలను మరింత క్లిష్టతరం చేసింది.ఈ ప్రమాదం కారణంగా ప్రాజెక్టుకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది.ప్రాజెక్ట్ భవిష్యత్తు పై నీలి నీడలు కమ్ముకున్నాయి.

టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులు వివిధ రాష్ట్రాలకు చెందినవారు. ప్రభుత్వం వారి సురక్షిత రక్షణకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే జిపియర్, డాగ్ స్కాడ్, ర్యాట్ మాన్ హోలర్స్, సింగరేణి, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాల సహాయంతో ఒక మృత దేహాన్ని వెలికి తీశారు. మిగిలిన వారి ఆచూకీ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు.టన్నెల్ లో కన్వేయర్ బెల్ట్ తెగిపోవడం,నీరు, మట్టి, బురద చేరడం సహాయక చర్యలకు ప్రధాన ఆటంకాలుగా నిలిచాయి.

ఈ ప్రమాదం రాష్ట్రంలోని ప్రాజెక్ట్ ల భద్రతా ప్రమాణాలపై చర్చను రేకెత్తించింది. ప్రభుత్వం, రెస్క్యూ బృందాలు, సైన్యం, సింగరేణి సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. కానీ ఆశించిన ఫలితం మాత్రం దక్కలేదు.

# ప్రజా సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

**రాయచోటి, మార్చి 10: :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా సంయుక్త కలెక్టర్× అందజేశారు.ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు× ఇలా ఉన్నాయతంబళ్లపల్లి మండలానికి చెందిన నాగరాజు నాయక్ తను వికలాంగుడినని తనకు ప్రభుత్వం వారు మూడు చక్రాల ఎలక్ట్రిక్ స్కూటర్ను ఇప్పించగలరని జిల్లా సంయుక్త కలెక్టర్కు విన్నవించుకున్నారు.రాయచోటి మండలానికి చెందిన అబ్దుల్ సత్తార్ తనకు రైతు భరోసా నగదు అందడం లేదని తనకు రైతు భరోసా అందేలా చూడగలరని జిల్లా సంయుక్త కలెక్టర్కు విన్నవించుకున్నారు.రాయచోటి మండలానికి చెందిన శేషాద్రి నాయుడు తాను ఒక ఆటో నడుపుకొని జీవనం సాగిస్తున్నానని తనకు ఇంటి స్థలం గాని ఇల్లు గాని లేదని తనకు ఇంటి స్థలం ఇప్పించవలసిందిగా జిల్లా సంయుక్త కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదనరావు, ఎస్ డి సి రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రేతల అరెస్టు



**రాజేంద్రనగర్,మార్చి 12** గంజాయి సేవిస్తున్న నలుగురిని మైలార్ దేవ్ పల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇందులో 300 గ్రాముల గంజాయి, మూడు ద్విచక్ర వాహనాలు,మూడు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లక్ష్మిగూడలోని వైట్ బిల్డింగ్ ప్రాంతంలోని నిర్మాణుష్య ప్రాంతంలో గంజాయి సేవించడంతో పాటు విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. పల్లెచెరువు ప్రాంతానికి చెందిన సయ్యద్ అర్షద్ (25),లక్ష్మిగూడకు చెందిన మహ్మద్ ఖాజా సోహెల్ (25), కోఠికి చెందిన ఎండి సలీమ్ (19), రాంనగర్ కు చెందిన ఎండి అమీర్ (19)లు నిర్మాణుష ప్రాంతాలను ఎంచుకోని గంజాయి సేవిస్తున్నారన్నారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో గంజాయిని విక్రయిస్తున్నారన్నారు. స్థానికంగా ఉన్న లేబర్ కు ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లల్లో తీసుకువచ్చి అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. పక్కాసమాచారంతో దాడి చేసి పట్టుకున్నామన్నారు. ఇందులో 300 గ్రాముల గంజాయి, మూడు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకోని రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఈ గంజాయి విక్రేతల దాడిలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ మక్సూద్ ఆలీ, ఎస్సైలు పైడి నాయుడు, చంద్రకాంత్, వెంకటరమణ, గోవర్ధన్, నందు, వంశీ, జంగయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.

## గ్రూప్ - 2 ఫలితాల్లో సత్తా చాటిన వినయ్ కుమార్ యాదవ్



**మందమర్రి,మార్చి12(సూర్యరేఖ)** మందమర్రి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఆవుల దేవేందర్-తులసి దంపతుల కుమారుడు వినయ్ కుమార్ యాదవ్ గ్రూప్ 2 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 117 వ ర్యాంక్ సాధించి సత్తాచాటాడు. చిన్నతనం నుంచి చదువుపై ఆసక్తి ఉన్న తిరుపతి తాజాగా వెల్లడైన గ్రూప్ 2 ఫలితాల్లో అత్యున్నత ర్యాంకు సాధించి తన సత్తా చాటుకున్నాడు.వినయ్ కుమార్ యాదవ్ గతంలో యుపిఎస్ఈలో ఎంపికయ్యాడు.ఇటీవల ఎన్ఫోర్స్ మెంట్ అధికారి నిర్వహించిన మెడికల్ పరీక్ష పూర్తయింది.ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్,అకౌంటెంట్ ఆఫీసర్ ఆఫ్ ర్యాంక్ రెండు ఉద్యోగాలు రావడంతో ఆ కుటుంబంలో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఉన్నత స్థాయి ఉద్యోగం చేయాలనే ఒక లక్ష్యంతో ముందుకు సాగిన పుత్రుడు సాధించిన విజయానికి తండ్రి గర్వంతో ఉప్పొంగిపోయాడు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు వినయ్ కు అభినందనల వర్షం కురిపించారు.

## అనితకు నేషనల్ లెజెండరీ ఎక్సలెన్స్ అవార్డు



**జగిత్యాల :** భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్, ఎన్జీవోస్ నెట్ వర్క్(భారత్) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్టసేవలందించిన మహిళామణులకు అందజేసే నేషనల్ లెజెండరీ ఎక్సలెన్స్ అవార్డు ను జగిత్యాల కు చెందిన ప్రముఖ కవయిత్రి,రచయిత్రి అయిత అనిత హైదరాబాదులో సంస్థ చైర్మన్ డా.బిక్కికృష్ణ, సినీనిర్మాత కంఠంనేని రవిశంకర్ ,ఎన్జీవోస్ నెట్వర్క్ నేషనల్ డైరెక్టర్ రావి దేవికాచౌదరి లచే స్వీకరించారు. ఈ మధ్యనే వీరు జగిత్యాల సిటీకేబుల్ వారిచే మహిళాశక్తిమాన్ అవార్డును కూడా పొందారు. అనితను సాహితీ వేత్తలు,కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కవయిత్రులు మద్దెల సరోజన, లక్కారాజు శ్రీలక్ష్మి , ములస్తం లావణ్య, ఓదెల గంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

## గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**జగిత్యాల :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.